విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 18, డిసెంబర్ 2023

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి

- కూలిపోతున్న వంతెనలను తక్షణమే నిర్మించాలి
- హెచ్ఎంసీ కాలువ పనులు వేగవంతం చేయాలి
- సీపీఐ మండల కార్యవర్గ సమావేశంలో నాయకులు ...

**విశాలాంధ్ర-కణేకల్లు :** ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో దృష్టి సారించి ప్రభుత్వం పరిష్కారానికి చొరవ చూపాలని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. పార్టీ అభివృద్ధి, మండల వ్యాప్తంగా అన్ని సమస్యల పైన చర్చ నిర్వహించారు. ముఖ్యఅతిథి మండల కార్యదర్శి ఎం.గౌస్ పీర్, పట్టణం కార్యదర్శి కే.మహబూబ్బాషా అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధాన అంశం కనేకల్ టౌన్ 41 సర్వే నంబర్లు విద్యుత్ స్తంభాలు, సిసి రోడ్ల నిర్మాణం, మరి అనేకమైన మౌలిక వసతులు, సమస్యలను పూర్తిగా శాశ్వతంగా పరిష్కరించాలని, అందులో భాగంగా కనేకల్ మండలం హెచ్ఎంసీ కాలువ పనులు వేగవంతం చేయాలని, అందులో కూలిపోతున్న వంతెనలు ప్రభుత్వం తక్షణమే వంతెనలు ఏర్పాటు చేయాలని, జరుగుతున్న ప్రమాదాలను నివారించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని, కనేకల్ మండలానికి కళ్యాణదుర్గం, బళ్లారి, బెంగళూరు, హైదరాబాదుకు ఇలాంటి సుదూర ప్రదే శాలు వెళ్లడానికి బస్సు సౌకర్యం తక్షణమే ప్రభుత్వం చేపట్టాలని, కళ్యాణ్‌దుర్గం డిపో నుంచి బస్సులు మండలానికి కొనసాగించాలని, మరి మండలంలో వరి ధాన్యం పండిస్తున్న ఈ ప్రాంతంలోని గత వ్యాపారస్తులు, దళారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయాలు చేసుకుని క్రషింగ్ చేయించి బియ్యాన్ని ప్రభుత్వం కేటాయించిన బియ్యం రేటుకే ప్రజలందరికీ అమ్మకాలు జరిగేవి, కానీ ఇప్పుడు ప్రస్తుతం వ్యాపారులు, గానీ, దళారులు గానీ ఏ ఒక్క కిలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని పేర్కొన్నారు. రైస్ మిల్లు యజమానులే రైతుల దగ్గరికి వెళ్లి ధాన్యాన్ని వారే కొనుగోలు చేసుకుని ఆ ధాన్యం రైసుమిల్లుల్లో క్రాసింగ్ చేసుకొని బియ్యాన్ని ఎక్కువ రేటుకు అన్ని మిల్లు యజమానులు సిండికేట్ అయ్యి షేర్ మార్కెట్ రూపంలో ప్రతిరోజు నోరు నుంచి 200 పంచుకుంటూ ఈరోజు ఉన్న ధర రేపు ఉండదు... ఒక రోజుకు ఒకరికి లేక ఇద్దరికీ విక్రయం చేసి స్టాకు లేదని చెప్తూ రేపు రావాలని చెప్పుతున్నారని మండిపడ్డారు.

మరోవైపు అదనంగా భారం మోపుతూ దిక్కుతోచని పరిస్థితి వ్యవస్థగా మారింది. మరి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. తక్షణమే స్థానిక ఎమ్మార్వో రైస్ మిల్లు యజమానులపై చర్యలు తీసుకోవాలని, అలా తీసుకొని ఎడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకులు, ధర్నాలు చేస్తామని సామాన్యమైన ప్రభుత్వం రేటు నియంత్రించకపోతే ప్రభుత్వంపై సంబంధించిన అధికారులపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యవర్గ సమావేశంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి కే.మహబూబ్ బాషా, రైతు సంఘం మండల కార్యదర్శి జెట్టిదాదు, ఇన్సాఫ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాక్షి జిలాన్, రామ్‌నగర్ శాఖ కార్యదర్శి హసేన్,మాల్యం శాఖకార్యదర్శి చందాహుస్సేన్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్ ఖలీల్ సాబ్, ఈ ఐ ఎస్ ఎఫ్ మండల కార్యదర్శి కే.శాంతరాజ్, ఇన్సాఫ్ కమిటీ ఎగ్జిక్యూటివ్, నెంబర్ 2 ఎస్షైచ్ షఫీ అహ్మద్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

- ఉరవకొండ సర్పంచ్ లలిత

**విశాలాంధ్ర-ఉరవకొండ:** ఉరవకొండ మేజర్ పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు సర్పంచ్ లలిత తెలిపారు. ఆదివారం స్థానిక లక్ష్మీ నరసింహ కాలనీ మసీదు వెనుక రూ.1.20 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న బోర్ వెల్ సిస్టం ట్యాంక్‌కు వైస్సార్సీపీ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటికే బోర్వెల్ సిస్టం ట్యాంకులు 80 వరకు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంకా ఎక్కడ అవసరం అయితే అక్కడ సిస్టం ట్యాంకులు నిర్మిస్తామని తెలిపారు.

## ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-శింగనమల:** జిల్లా కేంద్రంలో డిసెంబర్ 29వ తేదీన తలపెట్టిన ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని సంఘం నాయకులు కోరారు. ఆదివారం శింగనమల సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ చిరుతల మల్లికార్జున, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, డి.చిన్నప్ప యాదవ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.గోవిందు, సీపీఐ శింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం రైతుల సమస్యలపై ఏపీ రైతు సంఘం పోరాటాలలో అగ్రభాగాన ఉందన్నారు. అనంతపురం జిల్లా రైతాంగం యేటా కరువు కాటకాలతో ప్రకృతి విపత్తులతో పూర్తిగా నష్టపోతున్నారని, పెట్టిన పెట్టుబడులు కూడా చేతికిందక పంటలు చేతికొచ్చినా పాలకుల నిర్లక్ష్యంతో ఏదో రకంగా కుదేలవు తున్నారన్నారు.. రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల సాధన కోసం నిత్యం రైతులతో మమేకమై ఏపీ రైతు సంఘం పోరు బాటలో ముందు వరుసలో ఉందన్నారు, రైతు సమస్యలను ప్రభుత్వానికి వినిపించేందుకు అనంతపురం జిల్లా కేంద్రానికి గత12వ తేదీన కరువు బృందం పర్యటించింది. కరువు బృందానికి కళ్ళు తెరిపించేదు కోసం ఏపీ రైతు సంఘం జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు సమస్యలపైన వినతిపత్రం కూడా కరువు బృంధానికి అందజేశామని చెప్పారు. జిల్లా మహాసభలు ఈనెల 29వ తేదీన అనంతపురంలోని బీజీఆర్ కళ్యాణ మండపంలో జరుగుతున్నాయిని, ఇందులో రైతాంగ తీర్మానాలు ఆమో దించుకొని ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శివారెడ్డి, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మధుయాదవ్, చేనేతకార్మిక సంఘం మండల కార్యదర్శి నేసే మధు, బండిరామక్రిష్ణ, చంద్రశేఖర్, కుల్లాయప్ప, నారప్ప, వెంకటరెడ్డి, లలితమ్మ, నాగేశ్వరి, సత్తార్ గోపాల్, గోపాబిల్, రామంజినేయులు, రైతు సంఘం నియోజకవర్గ నారాయణస్వామి, పెద్దయెంకప్ప, సంజీవ రాయిడు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి,,

- రాప్తాడు రూరల్ మండలంలో 5000 మంది మహిళలకు పట్టాలు - ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**విశాలాంధ్ర-రాప్తాడు:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలో నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా పాపంపేట, కట్టకిందపల్లి, కొడిమి, నరసనాయని కుంట, ఆలమూరు, చిన్నంపల్లి, కామారుపల్లి పంచాయతీలకు చెందిన 572 మందికి ఇళ్ల పట్టాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిజాయితీగా పనిచేస్తున్నానన్నారు. రెండేళ్ల కిందటే ఈ పట్టాలు పంపిణీ చేయాల్సి ఉండగా టీడీపీ వారు కడుపుమంటతో కడుపుమంటతో కోర్టుకు వెళ్లి స్టేలు తీసుకురావడంతో ఆలస్య మైందన్నారు. ఆలస్యమైంది. మహిళలను లక్షాధికా రులను చేయాలని జగనన్న తపన పడుతున్నారని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణం లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ' అంటూ గ్రామాల్లో తిరుగుతున్న టిడిపి పెద్ద మనుషులు 2014 ఎన్నికల ముందు ఎన్ని హామీలు ఇచ్చారో ఒకసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు. విద్యారణ్యనగర్‌లో శోత్రియం భూముల్లో పేదలు ఇళు కట్టుకుంటే దానికి పరిటాల రవీంద్ర నగర్ అని బోర్డు పెట్టారు. దాదాపు 300 ఇళ్ల నుంచి లక్ష రూపాయల నుంచి 3 లక్షల వరకు వసూలు చేశారన్నారు. తాము వచ్చిన తర్వాత ప్రజలను కాపాడుకుంటూ వచ్చామన్నారు. వంద రోజుల్లో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రెండు విడతల్లోనూ ఈ పంచా యతీల్లోనూ 1697 ఇళ్ల స్థలాలను పంచుతున్నామన్నారు. రూరల్ మండలంలో ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికీ జలజీవన్ మిషన్ ద్వారా మంచి నీళ్లు ఇస్తామన్నారు. ఇళ్ల నిర్మాణం, నీళ్లు, గార్మెంట్ ఫ్యాక్టరీ అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించే మీముందుకు ఓట్లు అడిగేందుకు వస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు జూటూరు చంద్ర, ఎంపీపీ గుజ్జల వరలక్ష్మి, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ వెంకటేష్, కన్వీనర్లు రాధమ్మ, గోవిందరెడ్డి, నాయకులు ధనుంజయ యాదవ్, సందీప్ యాదవ్, శ్రీని వాసులు, లోకనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి

## సుగాలమ్మ ఆలయ ప్రారంభానికి హాజరైన ప్రభుత్వ విప్ కాపు..

**విశాలాంధ్ర-డి.హీరేహాళ్:** మండలంలోని హెచ్.సిద్దాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సుగాలమ్మ అమ్మవారి దేవస్థానం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరైయారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనన్ను ఆలయ కమిటీ సభ్యులు, వైసీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి..

- వైసీపీ ప్రభుత్వం ఏర్పడి ఐదు ఏళ్లు పూర్తి కావస్తున్నా మొండిచేయి
- సీపీఎస్ రద్దు మాట మర్చి మోసం చేశారు..
- ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు

**విశాలాంధ్ర-రాప్తాడు:** ఉపాధ్యాయులకు దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాప్తాడు జడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం ఏపీటీఫ్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి ఐదేళ్ల పూర్తి కావస్తున్నా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. సీపీఎస్ రద్దు మాట మర్చి ఉపాధ్యాయ, ఉద్యోగులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించక పోగా ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఏపీజీఎల్ఐ, పీఎఫ్ రుణాలు చెల్లింపులు 6 నెలలుగా ఆగిపోయాయన్నారు. 11వ పీఆర్సీ బకాయిల చెల్లింపులు ఇవ్వకపోగా, సీఎం జగన్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఒపీఎస్ అమలు మర్చిపోయి ఎవరూ అడగని జీపీఎస్ ఇచ్చి ఉపాధ్యాయ, ఉద్యోగులను దగా చేశారన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు చెల్లించాల్సిన మొత్తం బకాయిలు మెడికల్ బిల్స్‌తో కలుపుకుని సుమారు రూ.30 వేల కోట్లు ఉన్నాయన్నారు. సమగ్ర శిక్ష కార్యాలయాల్లో పని చేసే సిబ్బందికి ఇవ్వాల్సిన నాలుగు నెలల నుండి జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, అసోసియేట్ ప్రధాన కార్యదర్శి బి.హనుమప్ప, సబ్ కమిటీ సభ్యులు బొమ్మయ్య, మోహన్‌రెడ్డి, భాస్కర్, గాయత్రి, రామాంజనేయులు, డేనియల్, రాష్ట్ర కౌన్సిలర్లు అంజలీదేవీ, రమణ చెన్నకేశవులు, సర్దార్‌వలి మంజునాథ్, ధనుంజయ, రామచంద్ర, నాయకులు వన్నప్ప చిదంబర్రెడ్డి, రవికుమార్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, మురళి, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజం అభివృద్ధి

- విశిష్ట సేవా అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడు

**విశాలాంధ్ర-శెట్టూరు:** సమాజం అభివృద్ధి జరగాలంటే విద్య ఒక్కటే మార్గమని విశిష్ట సేవా అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడు బద్దే నాయక్ అన్నారు. ఆదివారం కళ్యాణదుర్గం పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ బేసిక్ సంబంధించిన అల్ ఇన్‌వన్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 120 మంది విద్యార్థులకు రూ.11 వేలు విలువ చేసే పుస్తకాలు అందించాడు.. విద్య కోసం తన వంతుగా సాయం చేస్తూనే ఉంటా నన్నారు. త్వరలోనే ఒక ట్రస్ట్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలియ జేశారు. భవిష్యత్‌లో విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు, యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ లోకేష్, ఉపాధ్యాయుడు అబ్దుల్, శివశంకర్ నాయక్, దశరథ్ నాయక్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## షష్టి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అభిషేకం చేస్తున్న పండితులు

**విశాలాంధ్ర-ఉరవకొండ:** ఉరవకొండ పట్టణంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాలలో భాగంగా ఆదివారం108 లీటర్ల పాలతో శతరుద్రాభిషేకంతో స్వామి వారికి హెూమము, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను తిలి పించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. సందర్భంగా ఆలయ ఈవో కృష్ణయ్య మాట్లాడుతూ 18వ తేదీ సోమవారం స్వామివారి కల్యాణో త్సవం అత్యంత వైభవంగా కన్నుల పండువగ జరుగుతుందని తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించాలని తెలిపారు.

## బొమ్మనహాళ్ ఎస్సైగా ఆంజనేయులు బాధ్యతలు..



**విశాలాంధ్ర-బొమ్మనహాల్:** మండల ఎస్సైగా ఆంజనేయులు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. రాప్తాడులో పనిచేస్తూ బదిలీపై బొమ్మనహాల్‌కు జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు చేయడంతో ఆయన ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పని చేస్తున్న శివ బెలుగుప్పకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఆంజనేయులు బాధితులు చేపట్టారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా గట్టి ఉంచుతామని ఎస్ఐ ఆంజ నేయులు తెలిపారు. శాంతిభద్రతలకు మండల ప్రజలు సహకరిం చాలని, గ్రామాలలో పేకాట, మట్కాలాంటి జూదాలు జరిగితే తమకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు. ఎస్సైగా బాధ్యతలు తీసుకోవడంతో మండలంలో పలువురు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఘనంగా ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల దినోత్సవం

**విశాలాంధ్ర-ఉరవకొండ :** ఉరవకొండలో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల జాతీయ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక విశ్రాంతి ఉద్యోగుల భవనం ఆవరణలో నిర్వహించిన సమావేశానికి విశ్రాంతి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు కె.కిష్టప్ప అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ సబ్ ట్రెజరీ అధికారి డి.నాగేంద్రబాబు, ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ జి.రాజేష్ హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాగేంద్రబాబు మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగులు అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం హర్షనీయ ం అన్నారు. విశ్రాంతి ఉద్యోగులకు సంబంధించి ట్రెజరీలో ఏచిన్న సమస్యలు ఉన్న ముం దుండి పరిష్కరిస్తా మన్నారు. పదవి విరమణ తర్వాత కూడా అందరూ రోజు కలుసుకొని మాట్లాడుకోవడం అభినందనీయం అన్నారు. ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ. ఉద్యోగంలో ఉన్నప్పుడు ప్రజాసేవ చేసి పదవి విరమణ తర్వాత కూడా సమాజాభివృద్ధికి పాటుపడాలని ఉద్దేశంతో అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించు కోవడం హర్షనీయం అన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కిష్టప్ప మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సుముఖంగా ఉన్నామన్నారు. పారదర్శకంగా యూనియన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గత సంవత్సరం కాలం పాటు ఉద్యోగ భవనం, కార్యక్రమాలకు సంబంధించి ఖర్చులు వివరాలను నివేదిక రూపంలో తయారుచేసి సభ్యులుకు అందజేశారు. అనంతరం 70 సంవత్సరాలు వయసు నిండిన విశ్రాంతి ఉద్యోగులను ఈ సందర్భంగా ఘనం గా సన్మానించి ఉద్యోగంలో ఉండగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ కార్యదర్శి వెంకట స్వామి, కోశాధికారి చెన్నా రాయుడ, యూనియన్ నాయకులు పోతప్ప, చౌడప్ప,కృష్ణమూర్తి, తమన్న వీరితో పాటు పెద్ద సంఖ్యలో విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం విశ్రాంతి ఉద్యోగుల యూని యన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్ను వారు ఆవిష్కరించారు.

నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న విశ్రాంతి ఉద్యోగులు

## పార్టీని నమ్ముకున్న వారికి తగిన గుర్తింపు

వైసీపీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ మందల లింగమయ్య

**విశాలాంధ్ర-శెట్టూరు:** పార్టీని నమ్ముకున్న వారికి తగిన గుర్తింపు లభిస్తుందని నూతనంగా ఎన్నికైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ మందల లింగమయ్య పేర్కొన్నారు. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నందుకే తనను వైసీపీ జిల్లా జనరల్ సెక్రెటరీగా నియమించారన్నారు. తాను ఎప్పుడూ పార్టీకి విధేయుడుగా ఉండి రాబోయే ఎన్నికలో పార్టీని గెలిపించి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, మంత్రి ఉషశ్రీ చరణ్ మరొకసారి కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా గెలిపించుకోవడమే లక్ష్యంగా అందరు కలిసి పనిచేస్తామని ఆయన తెలియజేశారు. ఆదివారం గొల్లపల్లి గ్రామంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర మంత్రి ఉషశ్రీ చరణ, మండల వ్యాప్తంగా జడ్పిటీసీకి, సర్పంచులకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అడ్డగోలు నిబంధనలతో జీవనోపాధికి అడ్డంకులు

**విశాలాంధ్ర-పామిడి :** విశాల పెర్రర్ వికలాంగుల మండల సమాఖ్య సభ్యులు ఫారెస్ట్ బంగ్లాలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గ్రామాలలో సొంత ఉపాధి పనుల కోసం ఎన్ఎస్ఎఫ్ డీసీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన నిధులను వెనక్కి పంపడం చాలా దురదృష్టకరం ఎంతో మంది వికలాంగులు ఎదురు చూస్తున్న నిధులను అమలు చేయకపోవడం చాలా బాధా కరం. ప్రభుత్వాలు వెంటనే వికలాంగుల పైన అడ్డంకు లను తొలగించి సొంతంగా జీవనోపాధి పొందుతున్న వారికి నిధులు కేటాయించి ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరికి ఎంప్లాయ్ షూరిటీలు కావాలంటే ఎలా సాధ్యం అవుతుంది, కళ్ళ ముందర అన్నం పెట్టి తినలేని పరిస్థితి లో ఉంది. ఈ ఎన్ఎస్ఎఫ్ డిసి నిధులు దయచేసి నిబంధనలను సడలించి సొంతంగా వ్యాపారాలు చేసుకుంటున్నావారికి ఉపాధి కల్పించాలని కోరుతున్నాము. దీనిపైన ఉన్నతాధికారులు జోక్యం చేసు కొని ప్రతి వికలాంగునికి అండగా నిలవాలని అనంతపురం జిల్లా వికలాంగుల ఏడి రసూల్ ని మా పరిస్థితిని గమనించి పై ఉన్న అధికారులకు మా సమస్యలను వివరించి తమకు వెంటనే ప్రభుత్వం నుంచి సహాయాలు అందించాలని ఏడి రసూల్‌ని కోరారు. మండలంలో అనేకమంది సొంత వ్యాపారాలు పెట్టుకొని అనేక మంది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాము. షాపు బాడిగలు ఎక్కువ అడ్వాన్సులు మరియు వస్తువులు కొని తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉంది దయచేసి ప్రభుత్వం వెంటనే స్పందించాలని విశాల ఫెర్రర్ వికలాంగుల మండల సమైక్యవారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాల ఫెర్రర్ మండల అధ్యక్షుడు కేసువాచారి సెక్రటరీ సర్వేశ్, సంఘం లీడర్స్ శివన్న, బందే సాబ్, నరసింహులు, ఓబులపతి, సుధాకర్ రెడ్డి, కుమ్మరి, సుధాకర్, రామతుల్లా, అప్పన్న గారి కుమార్, వంకరాజు కాలువ నాగభూషణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వికసిత భారత్ సంకల్పయాత్ర

**విశాలాంధ్ర-పుట్లూరు:** మండల పరిదిలోని మడుగుపల్లిలో సోమవారం ఉదయం 9.00 గంటలకు చాలవేములలో మధ్యాహ్నం 2.00 గంటలకు వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం సంబంధించి ఒక ప్రచార వాహనం ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎంపీడీవో యోగానంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు అందరూ పాల్గొనాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులు, మండల, ఆయా గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# ఎమ్మెల్యేగానే మీ గ్రామంలో అడుగుపెడుతా..

**నాలుగు నెలల ముందే ఎమ్మెల్యేకి గుడ్‌బై చెబుతున్నారు**

**అంగన్వాడీలపై ప్రభుత్వ వైఖరి దుర్మార్గంగా ఉంది**

**ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్**

**వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు..**

పార్టీలో చేరిన నాయకులతో పరిటాల శ్రీరామ్

**విశాలాంధ్ర-బత్తలపల్లి :** ఇప్పుడు మీ గ్రామంలోకి వచ్చి సమస్యలు తెలుసుకున్నా.. నాలుగు నెల తర్వాత ఎమ్మెల్యేగానే మీ గ్రామంలో అడుగుపెట్టి సమస్యలు పరిష్కరిస్తానని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బత్తలపల్లి మండలం గరిశనపల్లి పంచాయతీ లోని జలాలపురం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరారు. గ్రామానికి చెందిన పోతలయ్య, శివయ్య, రామక్రిష్ణ, తిరుపాలు, మల్లికార్జున, రామన్న ఇతర ముఖ్య నాయకులు, వారి కుటుంబసభ్యులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. శ్రీరామ్ వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ విధానాలు, ఆ పార్టీ నాయకుల తీరుతో విసిగిపోయి తాము టీడీపీలోకి చేరినట్టు నాయకులు తెలిపారు. టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో టీడీపీ గెలుపు ఎప్పుడో డిసైడ్ అయిందన్నారు. అందుకే వైసీపీ నాయకులంతా టీడీపీలోకి వస్తున్నారన్నారు. కొత్తగా వచ్చిన నాయకులతో కలసి ఇప్పుడున్న వారు సమిష్టిగా పని చేయాలన్నారు. అనంతరం శ్రీరామ్ దృష్టికి గ్రామంలో నెలకొన్న సమస్యల్ని తీసుకొచ్చారు. వాటిన్నింటినీ నోట్ చేసుకున్న శ్రీరామ్ మళ్లీ ఎమ్మెల్యేగానే మీ గ్రామంలోకి వస్తానని.. అప్పుడు మీ సమస్యల్ని పరిష్కరిస్తానని చెప్పడంతో నాయకుల్లో ఆనందం వ్యక్తమైంది. చంద్రబాబు అరెస్ట్ తర్వాత టీడీపీ బలహీనంగా మారుతుందని వైసీపీ నాయకులు భావించారని.. కానీ రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తారని ఊహించలేదన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి గుడ్ మార్నింగ్ కార్యక్రమం చేస్తుంటే.. ప్రజలు నాలుగు నెలల ముందే గుడ్ బై చెబుతున్నారని శ్రీరామ్ కామెంట్ చేశారు. మండల కన్వీనర్ నారాయణరెడ్డి, కుమ్మరి సాధికారిక రాష్ట్ర అధ్యక్షుడు మదనాపు పోతులయ్య, కేశవరెడ్డి, రవి, చల్లా శ్రీనివాసులు, సురేంద్రనాయుడు, బొమ్మినేని శ్రీరాములు, చిత్తంబర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి మాట నిలుపుకోవాలి

- రూ.26 వేల జీతం ఇవ్వాలి
- తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి
- అగలిలో అంగన్‌వాడీలు మానవహారం

**విశాలాంధ్ర-అగళి :** సమస్యలు పరిష్కారానికి అంగన్వాడీలు నిర్వహి స్తున్న సమ్మె ఆదివారం సెలవు రోజైన కూడా సమ స్యలు పరిష్కరించానిదే విర మించే ప్రసక్తే లేదని నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. బస్‌స్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి పలు నినాదాలు చేశారు. ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి జగన్‌ఇచ్చిన మాట ప్రకారమే తాము డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ కంటే 1000 జీతం ఎక్కువ ఇస్తామని మాట ఇచ్చారని వాటిని నెరవేర్చలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని మినీ అంగన్వాడీలను ప్రధాన అంగన్వాడీలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. చనిపోయిన వర్కర్, హెల్పర్ల కుటుంబంలోనే ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. పెండింగ్లో ఉన్న టీఏ. డీఏ బిల్లులు చెల్లించా లని డిమాండ్ చేశారు. అంగన్వాడిలపట్ల రాజకీయ వేధింపులు ఆపాలని ఐసిడి ఎస్‌కు బడ్జెట్ పెంచాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో వెంకమ్మ, జయమ్మ, రమామణి, శిల్ప, నరసమ్మ, భాగ్యమ్మ రంగమ్మ, రమాదేవి, అనిత లక్ష్మి శ్రీదేవి, సుధారాణి,లక్ష్మీ, మంజమ్మ, పుట్టతాయమ్మ పాల్గొన్నారు.

## నాయకులు, కార్యకర్తల కృషే.. పార్టీని బలోపేతం చేస్తుంది..

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**

**- ధర్మవరంలో 250 కుటుంబాలు వైసీపీలో చేరిక**

**విశాలాంధ్ర-ధర్మవరం:** నాయకులు, కార్యకర్తల కృషి వైసీపీ పార్టీని అభివృద్ధి పరుస్తుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపేటలో 250 కుటుంబాలతో పాటు పలువురు టిడిపి నాయకులు వైసీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారందరికీ వైఎస్‌ఆర్సిపి పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీ చేరిన వారిలో కొత్తపేటకు చెందిన ఇదాయతుల్ల మాట్లాడుతూ వైఎస్‌ఆర్సిపి పార్టీ యొక్క సిద్ధాంతాలు నేటి రాష్ట్ర ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయని, ఆ సిద్ధాంతాలు నచ్చడం వల్లనే పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. తన వంతుగా పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. తదుపరి ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా, అన్ని కులాలు వర్గాలకు సమ న్యాయం చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నాడని తెలిపారు. తాను కూడా నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు గుడ్ మార్నింగ్ ద్వారా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నానని, ప్రభుత్వ నిధులతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు కౌన్సిలర్లు, ఇంచార్జిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 19న వ్యాపారులకు అవగాహన సదస్సు

**డిపో మేనేజర్ సత్యనారాయణ**

**విశాలాంధ్ర-ధర్మవరం:** ధర్మవరం ఆర్టీసీ డిపోకు చెందిన బత్తలపల్లి మండలంలో గల ఆర్టీసీ బస్టాండ్‌లో వ్యాపారులకు అక్కడ గల ఖాళీ స్థలాల గురించి అవగాహన సదస్సు ఈనెల 19వ తేదీ ఉదయం 11:30 గంటలకు నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం బత్తలపల్లి ఆర్టీసీ బస్టాండ్ నందు ఖాళీ స్థలం ఉందని, ఆర్‌ఎం ఆదేశాల మేరకు ఆ స్థలాన్ని 15 సంవత్సరాలు లీజుకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వ్యాపారస్తులు పాల్గొని ఆ లీజు స్థలంపై గల అనుమానాలను కూడా నివృత్తి చేసుకొనే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా వ్యాపారులు తమ అభిప్రాయాలను తెలపవచ్చన్నారు. ఆసక్తి గల వ్యాపారులు ఈ అవగాహన సదస్సులో పాల్గొని, ఆర్టీసీ ఆదాయ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలకు తరలిరండి

**- ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం**

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఈనెల 23వ తేదీ శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం మాట్లాడుతూ తెల్లవారుజామున 2 నుండి ఒకటిన్నర వరకు ఉత్తర ద్వార దర్శనం తదుపరి మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి రాత్రి 10 గంటల వరకు దక్షిణ ద్వారము దర్శనం కల్పించబడునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాజరవుతున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా జనవరి 14వ తేదీ ఆదివారం ఉదయం 10 కు శ్రీ గోదాదేవి వార్ల కళ్యాణ మహోత్సవాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉభయ దాతలుగా దాశెట్టి పద్మావతి దాశెట్టి సుబ్రహ్మణ్యం వ్యవహరిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు,భాను ప్రకాసు సాంప్రదాయ పద్ధతిలో ఈ ముక్కోటి ఏకాదశి వేడుకలను నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా గోదాదేవి వార్ల కళ్యాణ మహోత్సవ వేడుకలు శాశ్విత దాతల చందా సహకారంతో నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా ముక్కోటి ఏకాదశి రోజున శ్రీవారి సేవకులుగా ఆర్యవైశ్య యువజన సంఘం, అన్నమయ్య సేవా మండలి, య్యప్పస్వామి సేవా కమిటీ, షిరిడీ సాయిబాబా సేవా సమితి వాలంటీర్లు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో వైకుంఠ ఏకాదశి పాలకమండలి వైస్ చైర్మన్ కుండ చౌదయ్య, సభ్యులు జగ్గా జయలక్ష్మి, సరన సౌందర్యలహరి, గిర్రాజు మహాలక్ష్మి, సత్రశాల అశ్వత్ర నారాయణ, పోరాళ్ల పద్మావతి, దాడితోట సునీత తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ హెల్త్ సెక్రెటరీలకు ఆన్‌లైన్ యాప్‌ల భారం తగ్గించాలి

- గ్రేడ్ -3 నుంచి హెల్త్ అసిస్టెంట్‌గా పదోన్నతులు కల్పించాలి
- ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ నేతలు
- వేధింపులు మానుకోవాలి

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ వార్డు సచివాలయ (ఏఎన్‌ఎమ్స్) హెల్త్ సెక్రటరీలకు ఆన్‌లైన్ యాప్‌లు కుదించి, పని భారం తగ్గించాలని ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి, ఉప ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏఐటియుసి సత్యసాయి జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం సాయి ఆరామంలో గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ (ఏఎన్‌ఎమ్స్) జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి లక్ష.మందికి పైబడి ఉద్యోగ అవకాశాలు కల్పించారని తెలిపారు. సచివాలయంలో అనేక శాఖల ఉద్యోగులకు లేని పనిభారం సచివాలయం ఏఎన్‌ఎంలకు ఉందన్నారు. దాదాపు 50 రకాల ఆన్‌లైన్ యాప్‌ల కారణంగా గర్భవతులకు, బాలింతలకు పసిపిల్ల లకు సేవలు చేయలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆన్‌లైన్ యాపు లు కుదించాలని కోరారు. రెగ్యులర్ ఏఎన్‌ఎంలకు ఇస్తున్న అన్ని సౌక ర్యాలు అలవెన్సులు సచివాలయం ఏఎన్‌ఎంలకు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని కోరారు. యూనిఫాం అలవెన్సులు, సాధారణ బదిలీల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారుల వేధింపులు మానుకోవాలని కోరారు. సచివాలయం ఉద్యోగులకు, అంగన్వాడీల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు అధికారులు మానుకోవాలని ఫీల్డ్ స్థాయిలో చిరు ఉద్యోగులు సచివాలయం ఏఎన్‌ఎంలు కలిసి మెలిసి పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ సత్యసాయి జిల్లా కార్యదర్శి పరిమిళ, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్, కుమార్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పవన్ కుమార్, రాజేంద్ర ప్రసాద్, పద్మా,పుష్పలత,గౌషియా,అనిత కుమారి,రిహానా, జ్యోతి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లీలావతి

## పాలస్తీనా స్వేచ్ఛ కోసం గళమెత్తుదాం

**-పుస్తకాన్ని ఆవిష్కరించిన సిపిఐ నాయకులు**

**- ఇజ్రాయిల్ దాడి ఆపాలని డిమాండ్**

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి ఆపాలని స్వేచ్ఛ కోసం గల మెట్టుదాం పుస్తకాన్ని సిపిఐ నాయకులు ఆవిష్కరించారు. ఆదివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం కాటమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వేమయ్య మాట్లాడుతూ విశాలాంధ్ర బుక్ హౌస్ ముద్రించిన పాలస్తీనా స్వేచ్ఛ కోసం గళమెత్తుదాం అనే పుస్తకాన్ని విడుదల చేయడం జరిగింది. ప్రపంచ దేశాలు సైతం పాలస్తీనాకు స్వేచ్ఛ కావాలని, యుద్ధం వద్దు శాంతి ముద్దు అంటూ భారత్ సహా అమెరికా బ్రిటన్ జర్మనీ లాంటి పశ్చిమ దేశాలకు చెందిన పౌర సమాజంతో పాటు వివిధ దేశాల ప్రజలు పాలస్తీనా ప్రజల పక్షాన నిలిచి గొంతు కలుపుతున్నాయన్నారు. ఇజ్రాయిల్ దుందుడుకు చర్యలు దురాక్రమణ ఆపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, గంగాధర్, శ్రీరాములు, రాజేంద్ర, రమణ, మహదేవ్, కౌన్సిల్ సభ్యులు నల్లజోడు పవన్, గోరంట్ల ఆంజనేయులు, ఓడిసి చలపతి, చల్లా శ్రీనివాసులు, బండ్ల వెంకటేష్, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## యువగళం ముగింపు బహిరంగసభను జయప్రదం చేద్దాం

**టీడీపీ రాష్టకార్యనిర్వాహక కార్యదర్శి సవిత**

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత ఆదివారం పాత్రికేయులతో మాట్లాడుతూ లోకేష్ తన గళాన్ని కోట్లాది మంది ప్రజల గొంతుకనే తన గళంగా వినిపించారని పేర్కొన్నారు.. యువగళం పాదయాత్ర అన్ని ప్రాంతాల్లో సరికొత్త రికార్డులను నెలకొల్పిందన్నారు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి వైసీపీ నాయకులు దాడులకు పాల్పడ్డారన్నారని మండిపడ్డారు. ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన జగన్‌రెడ్డి.. పాదయాత్రను అడ్డుకొనేందుకు రకరకాల విన్యాసాలు చేశారని అన్నారు. ఈనెల 20వ తేదీ భోగాపురం మండలం పోలిపల్లిలో నిర్వహించనున్న టీడీపీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు దశకు వచ్చేసింది. ఈఏడాది జనవరి 27న ప్రారంభమైన పాదయాత్ర ఈనెల 20తో ముగియనుంది. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అనాథ ఆశ్రమంలో గోనుగుంట్ల విజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర-ధర్మవరం :** మండలంలోని గొట్లూరులో గల అనాథాశ్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గోనుగుంట్ల విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధుల నడుమ బర్తడే కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. తదుపరి ఆశ్రమ నిర్వాహకులు చంద్ర జాతరకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, అమరేంద్ర, నరసింహులు, చిరంజీవి, పోతులయ్య, తలారి ఈశ్వరయ్య, కంబగిరి తదితరులు పాల్గొన్నారు.

## యశోద పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**విశాలాంధ్ర-ధర్మవరం:** జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ టార్గెట్ బల్ ఛాంపియన్షిప్ పోటీల్లో స్థానిక యశోద ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి మంచి గుర్తింపు తెచ్చారని అంబికా ముక్కోటి సేవా కమిటీ చైర్మన్ శివ హ్యాండ్ బాల్ కార్యదర్శి శివ తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఈ ఛాంపియన్‌షిప్‌లో 23 టీములు రావడం జరిగిందని, బాలురు ఫస్ట్ ప్లేస్ తిరుపతి టీంను గెలిచారని గన్ సిటీలో అనంతపురం టీం ఫస్ట్ ప్లేస్‌లో వచ్చారని చెప్పారు. అదేవిధంగా సెకండ్ ప్లేస్‌లో జిల్లా టీం గెలుపొందిందని, బాయ్స్ సెకండ్ ప్లేస్ కడప, బాయ్స్ థర్డ్ ప్లేస్ అన్నమయ్య జిల్లా, గర్ల్స్ థర్డ్ ప్లేస్ నెల్లూరు ఈ టీం అన్నింటిని యశోద స్కూల్ యాజమాన్యం అకాడమిక్ డైరెక్టర్ పృధ్విరాజ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రోబాల్ కార్యదర్శి రవి టార్గెట్ బాల్ కార్యదర్శి సత్యసాయి జిల్లా సుధారాణి, టార్గెట్ బాల్ అధ్యక్షులు అశోక్ కుమార్ పాల్గొని అభినందనలు తెలిపారు.

## పేదలకు వైద్యం అందించడమే లక్ష్యం

**- యువర్స్ ఫౌండేషన్**

**విశాలాంధ్ర-ధర్మవరం:** పేద ప్రజలకు వైద్యం అందించడమే మా యువర్స్ ఫౌండేషన్ లక్ష్యమని అధ్యక్షులు వైకే శ్రీనివాసులు, కోశాధికారి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కొత్తపేటలో గల రామ్ నగర్‌లోని శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం కిమ్స్ సవేరా హాస్పిటల్ వారి సహాయ సహకారముతో, యువర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో నిర్వహించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ శిబిరంలో జిఆర్‌బి ఎస్/బిపి/ఈసీజీ/2 డి ఎకో పరీక్షలను ఉచితంగా చేశామన్నారు.గుండెనొప్పి, గుండె దడ, ఆయాసము, కళ్ళు తిరగడం, గుండెల్లో మంట కలగడం, చాతిలో బరువు గా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లవాపు రావడం, చెమటలు పట్టడం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారందరికీ కూడా తగిన వైద్య చికిత్సలు సలహాలు ఇచ్చారన్నారు. వందమంది రోగులకు వైద్య చికిత్సలను అందించారని చెప్పారు. అవసరమైన వారిని ఆరోగ్యశ్రీ కింద వైద్య చికిత్సలు చేయించుకోవడానికి అనంతపురానికి రెఫర్ చేశారు. కార్యక్రమంలో యువర్ ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ బి.వి సుబ్బారావు, చాంద్‌బాషా, షీలా నాగేంద్ర, పిఆర్‌ఓ జయరాం, రమేష్ బాబు, నామాల శ్రీనివాసులు, బండి నాగేంద్రతోపాటు కిమ్స్ సవేరా హాస్పిటల్ వైద్యులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త కనకదాస విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

**- వందల సంఖ్యలో పాల్గొన్న కురుబ సంఘం కుల బాంధవులు**

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్లో ఏర్పాటు చేసిన భక్త కనకదాస విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా కురుబ కుల బాంధవుల నడుమ ఘనంగా జరిగాయి. తొలుత కురుబ కుల బాంధవులు పట్టణంలోని పలకూడలిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గోరవయ్యలు నృత్యం, దప్పు వాయిద్యాలు అందరినీ విశేషం గా ఆకట్టుకున్నాయి. ఈ ర్యాలీలో పట్టణంలోని కురుబగేరికి చెందిన నారా యణస్వామి "భక్త కనకదాస వేషధారణ" అందరిని ఆకట్టుకుంది. స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి పెనుకొండ ఎమ్మెల్యే శంకర నారాయణ, ఎంపీ గోరంట్ల మాధవ్ , కురవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు కలిసి భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ, శిలాఫలకాలం ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లా డుతూ రాజకీయ ఉన్నతికి కురబలంతా సంఘటితం కావాలని తెలిపారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున కురబలు తరలిరావడం నాకెంతో సంతోషాన్ని ఐక్యమత్యాన్ని ప్రదర్శించగా ఉందని తెలిపారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద భక్త కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని కేటాయించిన ఎమ్మెల్యే కేతిరెడ్డికి కురుబ సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో కురుబ సామాజిక వర్గానికి మరిన్ని పదవులు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అంతేకాకుండా కురుబలంతా సంఘటితమై తమ సమస్యలను ఐకమత్యంతో పరిష్కరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మున్సిపల్ వాణిజ్య సముదాయానికి వకీల్ పెద్దయ్య కాంప్లెక్స్‌గా నామకరణం చేస్తామన్నారు. ధర్మవరం పట్టణానికి స్వర్గీయ వకీర్ పెద్దయ్య చేసిన సేవలకు గుర్తుగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు, కురుబ సంఘం నాయకులు మాలగౌండ్ల మల్లికార్జున, కురుబ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, గిరక నారాయణస్వామి, కోటి వెంకటేష్, గవ్వల బాబు, పాల సూరి, కాపాడమేశ్వరయ్య, కప్పల బలరాం, నెమలి ఈశ్వరయ్య, బండి ఉజ్జనప్ప, కప్పల బలరాంతో వందల సంఖ్యలో కురుబకుల బాంధవులు పాల్గొన్నారు.

# చేనేత సత్తా మహాసభలో చాటుదాం..

**జాతీయ చేనేత అధ్యక్షుడు బండారు ఆనంద్ ప్రసాద్**

**విశాలాంధ్ర-ధర్మవరం:** జనవరి 29న ధర్మవరంలో నిర్వహించబోయే చేనేత మహాసభలో మా చేనేత సత్తా చాటుతామని, ఇన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారిన మా చేనేత ఐక్య కుల సంఘాలకు ఎటువంటి ప్రాధాన్యత గుర్తింపు ఇవ్వలేదని జాతీయ చేనేత అధ్యక్షుడు బండారు ఆనంద్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం ప్రణవ్ ఫంక్షన్ హాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర చేనేత అధ్యక్షులు శివరాం ప్రసాద్, రాష్ట్ర చేనేత ఉపాధ్యక్షులు పిల్లల మర్రినాగేశ్వరరావు, రాష్ట్ర చేనేత ఉపాధ్యక్షులు కందికుంట వెంకటప్రసాద్-ఎక్స్ ఎమ్మెల్యే, రాష్ట్ర చేనేత ప్రముఖులు, జిల్లా, స్థానిక వ్యాపారస్తుల ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు చేనేత పరిశ్రమను వివిధ ప్రభుత్వాలు మరిచిపోయి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, ధర్మవరం పట్టు వ్యాపారులపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా రాష్ట్రవ్యాప్తంగా అసోసియేషన్ను ఏర్పాటు చేశామని, చేనేత పరిశ్రమ ఉనికిని కాపాడుకుంటూ భవిష్యత్తు ప్రణాళికలను రూపొందిస్తామని తెలిపారు. చేనేత కుల సంఘాలను ఐక్యం చేయడానికి మహాసభను నిర్వహిస్తున్నా మని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా ఐక్యంగా పోరాడుతా మని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చ గోష్టి కార్యక్రమంలో అనేక విషయాలను మాట్లాడామని చెప్పారు. ఏ పార్టీ అయితే మా చేనేత పరిశ్రమను గుర్తిస్తుందో ఆ పార్టీకే మా మద్దతు ఉంటుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా మా సేవలను కొనసాగిస్తామని తెలిపారు. మా చేనేత బలాన్ని రాష్ట్రీయ, జాతీయ స్థాయిలలో నిరూపించు కునేలా పలు ప్రణాళికలు కూడా రూపొందించామన్నారు. ఐక్యమత్యంతో చేనేత పరిశ్రమను కాపాడుకుంటామని, అవసరమైతే దశలవారీగా పోరాటాలు సలుపుతామని తెలిపారు. చేనేతను నమ్ముకున్న వారిపైన దాడులు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో జాతీయ చేనేత అధ్యక్షురాలు జయశ్రీ, స్థానిక పట్టు చీరల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజురవి, గౌరవ అధ్యక్షులు వెంకటరమణ, నాయకులు నాగరాజు గడ్డం శ్రీనివాసులు, బండారు ఆదినారాయణ, పల్లెం వేణుగోపాల్, చంద్రమౌళి, గిర్రాజ్ నగేష్, చింతా శ్రీనివాసులు, చింత నాగరాజు, గడ్డం పార్థసారథి, పరిసే సుధాకర్, డాక్టర్ నరసింహులు, రాయలసీమ జిల్లాల నుంచి కిరణ్ కుమార్ వివిధ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో చేనేత కుల బాంధవులు, శేషయ్య, రాముడు, ఏవి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పట్టు చీరలకు ప్రసిద్ధి ధర్మవరం ..

**- కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

**విశాలాంధ్ర-ధర్మవరం:** దేశవ్యాప్తంగా ధర్మవరం పట్టుచీరలకు ఎంతగానో ప్రసిద్ధిగాంచాయని, అలాంటి పట్టు చీరల షోరూమ్‌ను తాను ప్రారంభించడం నాకెంతో సంతోషంగా ఉందని కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఆదివారం సాంప్రదాయ పద్ధతిలో బట్టల షాపును కందికుంట వెంకటప్రసాద్ దంపతులు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. తదుపరి పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరంలో ఏళ్ల తరబడి చేనేత పరిశ్రమలు నమ్ముకుని జీవిస్తున్నారని, ఇటీవల చేనేత వ్యాపారులపై దాడి జరగడం బాధాకరమని, ముందు ఇలాంటి ఘటనలు జరగ కుండా అసోసియేషన్ గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. పట్టణ నడిబొడ్డున ఈ షోరూం ఉండడం జిల్లా ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. షోరూమ్ అధినేత గిర్రాజు రవి ఇప్పటికే చేనేత వ్యాపారులకు ప్రత్యక్షం గా, పరోక్షంగా అనేక సమస్యలను పరిష్కరించడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. తదుపరి ధర్మవరం పట్టణ వ్యాపారస్తులు, గిర్రాజు రవి దంపతులు కందికుంట వెంకటప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాతీయ చేనేత మహిళా అధ్యక్షురాలు జయశ్రీ, గడ్డం పార్థసారథి, గిర్రాజ్ నగేష్ పాల్గొన్నారు.

## వైసీపీలోకి భారీ చేరికలు...

**విశాలాంధ్ర-తలుపుల:** మండల కేంద్రంలో వైసీపీ సేవాదళ్ జోనల్ ఇంచార్జ్ చింతకుంట కృష్ణారెడ్డి డీకే బాబు ఆఫీస్‌లో తెలుగుదేశంపార్టీకి చెందిన వివిధ యూనియన్లకు సంబంధించిన 300 కుటుంబాలు కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమా లకు ఆకర్షితులై నేడు యువత పెద్దఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతోందన్నారు. జగనన్న సంక్షేమం, అభివృద్ధి రెండిటిని రెండు కళ్ళుగా భావించి రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు చేపట్టారని, 2014లో చంద్రబాబునాయుడు ప్రజలకు కల్లబొల్లి మాటలతో మభ్య పెట్టి అధికారం చేపట్టిన తర్వాత ప్రజలను ఏ విధంగా మోసగించారో ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, మండల కన్వీనర్లు, జెసిఎస్ ఇంచార్జిలు, వివిధ శాఖల చైర్మన్‌లు, డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 18, డిసెంబర్ 2023

# కానరాని పారిశుద్ధ్యం

- రోగాల బారిన జనం
- విధుల కన్నా స్వలాభం మిన్న
- నిర్లక్ష్యం ధోరణిలో శానిటేషన్ సిబ్బంది
- కదిరి పురపాలికలో తాండవిస్తున్న అపరిశుభ్రత

కదిరి మున్సిపాలిటీలో పేరుకుపోయిన చెత్త..

**విశాలాంధ్ర-కదిరి:** పురపాలక పరిధిలోని 36 వార్డుల్లో నెలకొన్న అపరిశుభ్రతపై అధికారులు, పాలకులు దృష్టి సాధించక పోవడంతో జనం రోగాల బారిన పడుతున్నారు. పారిశుధ్య కార్మికులు చెత్తను రెండు మూడు రోజులకోసారి తరలిస్తున్నారు. ఈ తరుణంలో మూగ జీవాలు చెత్తను చిందరవందర చేస్తుండటంతో ఆ చెత్తంతా రోడ్డు మధ్యలోకి చేరుతున్నది. కొన్ని ప్రాంతాల్లో చెత్త రోజూ తరలించని కారణంగా వ్యర్థ పదార్థాలు కుళ్లి దుర్గంధం వస్తుండడంతో అటువైపు వెళ్తున్న వారు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పలు వీధుల్లో సిమెంటు రోడ్లు లేకపోవడం మురుగునీటి కాలువలు లేకపోవడంతో వీధుల్లో మోకాళ్లలోతు నీరు రోడ్డుపై నిలిచి దోమలకు నిలయంగా మారింది. సాయంత్రమైతే చాలు దోమల బెడద ఎక్కువై పలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నామని పలువురు మహిళలు తమ అవేదనను శానిటేషన్ అధికారులపై వెళ్లగక్కుతున్నారు. మున్సిపాలిటీలో దాదాపు లక్ష మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. వీరి ద్వారా ప్రత్యక్షంగానో పరోక్షంగానో పన్నుల రూపంలో మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతుంది. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉంది... 36 వార్డుల్లో రోజువారీగా చెత్త తొలగించడంలో శానిటేషన్ అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పూర్తిగా వైఫల్యం చెందాలని ప్రజలు ఆరోపిస్తున్నారు. మురుగు కాలువలలో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడంతో మురుగునీరంత రోడ్లపై పారుతున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యారని, పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛభారత్ ఈ పట్టణంలో కనుచూపు మీద కనిపించదు... కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు చెప్పినట్లుగా ఇక్కడ పని చేస్తున్న శానిటేషన్ ఉద్యోగులు ఎవరూ ఏమి చెప్పినా మాకేంటి అనే ధోరణిలో వచ్చామా.... పోయామా అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం వద్ద వేలకు వేలు వేతనాలు తీసుకుంటూ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇకనైనా పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# నష్టపోతున్న పట్టు రైతులు...

**- చోద్యం చూస్తున్న పట్టు పరిశ్రమ అధికారులు**

**విశాలాంధ్ర-గుడిబండ :** మడకశిర నియోజకవర్గంలో పట్టు రైతులకు చాకీ సెంటర్ల యజమానులు చుక్కలు చూపిస్తున్నారు. పట్టు రైతుల బలహీనతను ఆసరాగా చేసుకుని చాకీ సెంటర్ల నిర్వాహకులు అందిన కాడికి దోచుకొంటున్నారు. హిందూపురం పట్టుగూళ్ళ మార్కెట్లో దాదాపు 80 శాతం పట్టు గూళ్ళు మడకశిర నియోజకవర్గం నుండే వెళుతోంది.మరీ ముఖ్యంగా గుడిబండ మండలం నుండే వెళుతుందటే అతిశయోక్తికాదు. అంతగా పట్టు రైతులు లేని కర్నాటక రాష్ట్రం పావగడ,శిరా,హిరియూరు, బాగేపల్లి, గౌరిబిదనూరు తాలూకాలలోని లింగద హళ్ళి, పావగడ, యాదలదుకు, కొడాలగుట్ట, గోపికుంటె, బాగేపల్లి, గౌరిబిదనూరు, హెంం హళ్ళి, జోగేనహళ్ళి, సాసులకుంటె తదితర గ్రామ స్థాయి, పట్టణాల్లో చాకీ సెంటర్లు ఏర్పాటు చేసు కొని ఎలాంటి నియమనిబంధనలు పాటించకుండా ఆంధ్ర రైతుల జీవనోపాధితో ఆటలాడుతున్నారు.100 గుడ్ల పట్టు పురుగులకు దాదాపు 4500 రూపాయలు వసూలు చేస్తూ నాణ్యత లేని పురుగులను రైతులకు కట్టబెట్టి ప్రతి రైతు నుండి ఒక పంటకు గరిష్టంగా 15000 రూపాయల వరకూ ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. రోజూ లక్షల్లో వ్యాపారం నిర్వహిస్తూ ఆంధ్ర రైతుల బలహీనతను ఆసరాగా చేసుకుని అందినకాడికి దోచుకుంటున్నారు. ఈ విషయం పట్టు పరిశ్రమ శాఖ అధికారులకు తెలిసినా స్థానికంగా పట్టు పురుగులు పెంపకంలో ఎలాంటి చొరవ తీసుకోకపోవడం, రైతులకు అందిస్తున్న పట్టు పురుగుల నాణ్యతను పరిశీలించకపోడం శోచనీయం. ప్రభుత్వం నుండి కూడా పట్టు రైతులకు ఎలాంటి ప్రోత్సాహకాలు అందడం లేదు. దీంతో చాకీ సెంటర్ల నిర్వాకంతో పట్టు రైతులు పట్టు పంటలో దిగుబడులు రాక అప్పులపాలై నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ఆదుకోవాలని పట్టు రైతులు కోరుతున్నారు.

## వృద్ధాశ్రమాల్లో అన్నదానం..

**విశాలాంధ్ర-యాడికి:** మండలంలోని ఆగాపే వృద్ధాశ్రమం లో, అదేవిధంగా మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో సివి రమణారెడ్డి 64వ జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమాలలో ఆదివారం అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్, పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో సివి రమణారెడ్డి కుటుంబ సభ్యులు హరి కృప, ప్రణీ రెడ్డి తేజస్విని ప్రియాంక పాల్గొన్నారు.

## వైకాపా జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రటరీగా శ్రీనివాసులు

**విశాలాంధ్ర-యాడికి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రటరీగా శ్రీనివాసులను ఎంపిక చేశారు. శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, తాడపత్రి ఎమ్మెల్యే శ్రీ కేతిరెడ్డి పెద్దారెడ్డి, యాడికి వైసీపీ సీనియర్ నాయకుడు బాలరమేష్ బాబు తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేస్తానని తెలిపారు.

## కొత్తచెరువులో చోరీ..

**- ఇంటి తాళం పగులగొట్టిన దొంగలు**

**- 4 తులాల బంగారం, రూ.లక్ష నగదు అపహరణ**

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** కొత్తచెరువులోని పోతలప గుడి వీధికి చెందిన కురుబ సాలమ్మ ఇంట్లో శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితురాలు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆమె ఇంటికి తాళం వేసి వారి బంధువుల ఇంకి వెళ్లింది. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆమె ఇంటికి వేసిన తాళం పగులగొట్టి అందులోకి ప్రవేశించి బీరువాను ధ్వంసం చేసి అందులో నాలుగు తులాల బంగారం, లక్ష రూపాయల నగదును అపహరించారు. బాధితురాలు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## ఉరవకొండలో ఓట్ల వెరిఫికేషన్..

ఓట్లు వెరిఫికేషన్ చేస్తున్న అధికారులు..

**విశాలాంధ్ర-ఉరవకొండ:** పట్టణంలో ఆదివారం అధికారులు ఓట్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. బూత్ నెంబర్ 103లో చేపట్టిన ఓట్ల వెరిఫికేషన్‌పై అధికారి వంశీ మాట్లాడుతూ బూత్ పరిధిలో ఇంటింటికి తిరిగి ఫీల్డ్ వెరిఫికేషన్ చేశామన్నారు. ఓటర్ల జాబితాను పరిశీలించి అందులో చనిపోయిన వారు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు వివరాలను సేకరించమన్నారు. కార్యక్రమంలో బీఎల్ఓలు యుగంధర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వైభవంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు..

**విశాలాంధ్ర-బొమ్మనహాల్ :** మండలంలోని నేమకల్లు గ్రామంలో ఆదివారం కురుబ సంఘం ఆధ్వర్యంలో భక్త కనకదాసు జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. కనకదాసు విగ్రహానికి విశేష పూజలు జరిపించారు. 101 కలశాలతో గంగాజలం తెచ్చి అభిషేకించి విశేష పుష్పాలంకరణ చేశారు. కనకదాసు చిత్రపటాన్ని ట్రాక్టర్‌లో ఉంచి గ్రామ పురవీధులో ఊరేగించారు. సందర్భంగా కురువ సంఘం అధ్యక్షుడు పరమేష్, నాయకులు గాలి బసప్ప, బెల్లీ హనుమంతరెడ్డి, చిక్కన్న మహేంద్ర మాజీ ధర్మకర్త వన్నూరుస్వామి పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరు..

**- ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**

**- అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు**

అమడగూరులో మానవహారం చేపట్టిన అంగన్‌వాడీలు

**విశాలాంధ్ర-అమడగూరు:** ఆరోరోజు రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా అమడగూరు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు ర్యాలీ చేసి, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు అంగన్వాడి వర్కర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. అంగన్వాడీల పట్ల, తమ న్యాయమైన డిమాండ్ల పట్ల ప్రభుత్వ వైఖరిని మార్చుకోవాలని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పారితోషకాన్ని అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని, చనిపోయిన వారి కుటుంబంలోనే ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని, అన్ని యాపులు ఒకే యాప్‌గా మార్చాలని, 2017నుండి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న టీఏ, డీఏ బిల్లులు చెల్లించాలని, నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలని తదితర డిమాండ్లతో ఈ సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్లకు అధికారుల ఫోన్ల బెదిరింపులు తీవ్రంగా ఖండించారు. సచివాలయ సిబ్బంది అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టటం సరికాదంటూ ప్రభుత్వమే ఆ విధంగా ఆదేశాలు ఇవ్వడం దుర్మార్గం అన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా పోరాటాన్ని పలచన చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇలా చేస్తున్నదని అంగన్వాడీలకు న్యాయం జరిగే వరకూ సమ్మె కొనసాగుతుందన్నారు.

## ఘనంగా విజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు...

**విశాలాంధ్ర-బత్తలపల్లి:** టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయకుమార్ జన్మదిన వేడుకలు బత్తలపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో భారీ కేక్‌ను అభిమానులు కట్ చేశారు. అనంతరం నాలుగు రోజుల కూడలిలో భారీగా బాణ సంచా పేల్చారు. ఆర్‌డీటీ ఆసుపత్రిలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసి రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోనుగుంట్ల నారాయణరెడ్డి, చల్లా శ్రీనివాసులు, తెలుగు యువత నాయకులు తాళ్లూరిసతీష్, తరిగోపుల చౌదరి, ముళ్ళగురి అయ్యప్ప,నెట్టెం రమణ, చెన్నకేశవ, చిట్రా నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన...

**- పాల్గొన్న వైసీపీ సీఈసీ సభ్యులు**

**విశాలాంధ్ర-తనకల్లు :** మండలంలోని ఈతోడు గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమలో వైసీపీ రాష్ట్ర సి.ఈ.సి పూల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం పూల శ్రీనివాసరెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పూల శ్రీనివాసరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి పూల శ్రీనివాసరెడ్డి రూ.20 వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ప్రజలంతా ఆ దేవుని కరుణాకటాక్షాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆగదు

పెనుకొండలో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో ఉన్న తిమ్మాపురం అంగన్వాడి కేంద్రం వద్ద అంగన్వాడి సెంటర్ లో ఉన్న చిన్నారులు, లబ్ధిదారులు సెంటర్ ముందు మరియు మండల వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల వద్ద వర్కర్స్ హెల్పర్స్ వర్కర్స్ ధర్నా నిర్వహించారు.. తమ సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం ఉధృతం చేస్తాం పోరాటం ఆపేది లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్ ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ లక్ష్మీదేవి, కృష్ణవేణి, టీడీపీ కౌన్సిలర్ గిరి, రియాజ్, చికప్ప పాల్గొన్నారు.

## బీసీలు రాజకీయంగా ఎదగాలి

**- ఐక్యవేదిక నాయకుల పిలుపు**

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** బీసీలు రాజకీయంగా ఎదగాలని బీసీ ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. ఆదివారం సాయి ఆరామంలో శివప్ప, అధ్యక్షులు కొట్టాల శ్రీరాములు, గౌరవ అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ,ఉపాధ్యక్షులు తిరుపతేంద్ర,గౌరవ అధ్యక్షులు గఫర్ బాయ్. ప్రధాన కార్యదర్శి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల రాజకీయ చైతన్యం కోసం. బీసీల రాజ్యాధికారం కోసం. బీసీలు రాజకీయంగా ఎదగడానికి రాష్ట్రస్థాయి అన్ని జిల్లాలు తిరిగి కమిటీలు వేయడం జరిగిందన్నారు.పుట్టపర్తి లో. జనవరి మొదటి వారంలో బిసి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని పార్టీలు రాజకీయంగా అణచివేస్తున్నారని బీసీలు అందరూ ఏకతాటిపై కలిసికట్టుగా బీసీల సత్తా చాటి ఏ పార్టీ అయితే బీసీలను రాజకీయంగా తగిన గుర్తింపు ఇస్తుందో వారికి మద్దతు ఇస్తామన్నారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు ప్రమాణ స్వీకారం చేశారు..ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కొనపరవి,పెద్ద పోతుల రవీంద్ర నాయుడు,శ్రీనివాస నాయుడు, జి.సుధాకర్, మహేష్, రమణ, హరి కృష్ణ,వి లక్ష్మయ్యా, మేకల కేశప్ప, టీ.మహేంద్ర నాయుడు, పి.రమణ,కే చంద్రాయుడు,సి ఒబుసేష్,పి వెంకటేష్, ఎన్.వాల్మీకి నరేష్, జి.నాగేంద్ర, రామంజి.. కేశినేని ఆదినారాయణ. సత్తి. లావణ్య, శ్యామల సుబ్రహ్మణ్యం. రమణ .. పార్థసారథి. కదిరి శ్రీనివాసులు. వెంకటరమణ. వాల్మీకి సుధా. జనార్ధన. కే.పాపన్న. డి.చంద్రశేఖర్. హరికృష్ణ. కే.బాలు. శ్రీనివాసులు . సూర్యనారాయణ. ఎం.ఈశ్వరయ్య. ఓబులేసు. శివ. మేకల కేశప్ప ,కేశవ, కుల్లైప్ప సాయికుమార్ . వెంకటేష్. నాగరాజు. కుంచపు ప్రకాష్ . రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన నాయకులు

**విశాలాంధ్ర-కొత్తచెరువు :** మండలంలోని బైరాపురం పంచాయతీలో గల ఓబుల్ దేవరపల్లి, చౌనుకుంటపల్లి గ్రామాలలో 14 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలోకి మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం చేరారు. చేరినవారు చెన్నారెడ్డి, గోవిందరెడ్డి, నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, గోపాల్‌రెడ్డి, చిన్నపరెడ్డి.. వీరికి పల్లె రఘునాథరెడ్డి పసుపు కండువాలేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు విసుగు చెందారన్నారు. టీడీపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాల చేశారని, గ్రామాల్లో అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కష్టపడి పార్టీ కోసం పనిచేయాలని ఆయన వారికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, బైరాపురం సర్పంచ్ రవికుమార్, నాయకులు లక్ష్మీనారాయణ, సూరి, మాజీ ఎంపీటీసీ సుధాకర్, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, బోయ రాజు, బాబు, వెంకటేశులు, భక్తవత్సలం నాయుడు , తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా పూల శ్రీనివాస్‌రెడ్డి

ఆర్థిక సాయం అందిస్తున్న పూల శ్రీనివాసరెడ్డి

**విశాలాంధ్ర-తనకల్లు:** మండలంలో వైసీపీ కార్యకర్తలకు అండగా ఆ పార్టీ సీనియర్ నేత పూల శ్రీనివాస్‌రెడ్డి నిలుస్తున్నారు. ఈ తోడు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త నరసింహులు మరణించిన విషయాన్ని తెలుసుకున్న పూల శ్రీనివాసరెడ్డి కుటుంబానికి ధైర్యం చెప్పి రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త ద్విచక్ర వాహనంలో గాయపడగా కుటుంబానికి భరోసా నిచ్చి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. బాధితులు అడగకుండానే విషయం తెలుసుకుని సహాయం చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జనార్దన్ రెడ్డి, సునీల్‌రెడ్డితో పాటు కార్యకర్తలు. నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ

**భూమి పూజలో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి**

భూమి పూజ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

**విశాలాంధ్ర-ఎన్‌పికుంట :** మండలంలోని నడిమి బోటు కొండ వద్ద నూతన అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఆదివారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులు శాసనసభ్యులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిలు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, అయ్యప్ప భక్తులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించాలని మంత్రి స్వగృహానికి వెళ్లి ఆహ్వానించడంతో ఆదివారం భూమిపూజ కార్యక్రమం నిర్వహిం చారు. మండల కేంద్రంలో సిఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న అయ్యప్ప స్వామిగుడి నిర్మాణానికి సుమారు రూ.20 లక్షలతో నిర్మించబోతున్న అయ్యప్ప ఆలయంలో సకల సౌకర్యాలు ఉండేటట్లు చూడాలని మంత్రి స్థానికులకు తెలిపారు. గుడి పరిసర ప్రాంతాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అయ్యప్ప దీక్షను 41 రోజులపాటు నియమ నిబంధనలు పాటించి అయ్యప్పని కొలుస్తూ ఆరాధించే భక్తులకు స్థానిక మండల కేంద్రంలో కూడా అయ్యప్ప గుడిని నిర్మించుకోవాలనే కోరిక తో సోలార్ నిధులతో గుడి నిర్మించుకోవడానికి వీలుకావడం ఎంతో శుభప్రదం అని తెలిపారు. ఈ అయ్యప్ప గుడి భూమి పూజ కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచ్చేసి భూమిపూజ కార్యక్రమం నిర్వహిం చడం పట్ల మండల ప్రజలు అయ్యప్ప భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. సోలార్ హబ్‌లో భూమి కోల్పోయిన రైతుల్లో నేటికీ కొందరు పరిహారం అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే పరిహారం అందిచాలని పలువురు రైతులు వినతిపత్రం అందజేయగా న్యాయం చేయడానికి చూస్తామని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. కార్యక్రమంలో మంత్రితో పాటు శాసనసభ్యులు, మండల వైసీపీ కన్వీనర్ రంగారెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్‌రాఘవయ్య, వైసీపీ నాయకులు తిమ్మారెడ్డి, రంగారెడ్డి, జవుకులు వెంకటేష్, స్థానిక వైసీపీ అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## 25 జంటలకు సామూహిక వివాహాలు

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** మండలంలోని చెన్నకేశవపురంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో పుట్టపర్తికి చెందిన చెల్లా కిట్టు ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక వివాహాలు నిర్వహించారు. 25 జంటలకు అర్చకులు మంత్రోత్సాహాలతో వివాహాలు నిర్వహించారు. సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మెంబర్ రత్నాకర్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే తండ్రి వెంకట్రాంరెడ్డి, నూతన జంటలను ఆశీర్వదించారు. అనంతరం వచ్చిన వారందరికీ భోజనాలు ఏర్పాటుచేశారు. నూతన జంటలకు పెళ్లిసామగ్రి, వంటసామగ్రి ఉచితంగా అందజేశారు